
ఆంధ్రజ్యోతి ***
ANDHRAJYOTHY
నల్లగొండ
5
మంగళవారం 14 మే 2024



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్లు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.162	235	267
సూర్యాపేట	రూ.165	240	270
నల్లగొండ	రూ.158	236	278

ఉష్ణోగ్రత గరిష్ఠం 38.5 , కనిష్ఠం 24.0



నల్లగొండ జిల్లాకేంద్రం పరిధిలోని మర్రిగూడెంలో ఓటేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు

పోలింగ్ ప్రశాంతం

- ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు
- మొరాయించిన ఈవీఎంలతో జాప్యం
- నల్లగొండ పార్లమెంటుకు సాయంత్రం ఐదు వరకు 70.36 శాతం పోలింగ్ నమోదు
- ఓటుహక్కు వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నాలుగో విడత ఎన్నికల పోలింగ్ సోమవారం ఉమ్మడి జిల్లాలోని భువనగిరి, నల్లగొండ పార్లమెంట్ స్థానాల్లో సందడిగా కొనసాగింది. ఉదయం ఆరు నుంచే మహిళలు, వృద్ధులు పోలింగ్ కేంద్రాల బాటపట్టారు. గంట గంటకూ పోలింగ్ శాతం పెరుగుతూ సాయంత్రానికి దాదా పు పూర్తయింది. అక్కడక్కడ ఈవీఎంలు మొరాయిం చినా, కాస్త ఆలస్యంగానైనా పోలింగ్ ప్రారంభమై, సాయంత్ర పొద్దుపోయాక ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఎండల్లోనూ ఓటర్లు కేంద్రాలకు తరలిరావడం కన్పించింది. యువత ఈసారి ఓటేసేందుకు ఆసక్తి చూపారు. పోలింగ్ పూర్తయ్యాక ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలించారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

అత్యంత ఉత్కంఠంగా కొనసాగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈవీఎంల మొరాయింపులు తప్ప ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాలకు సోమవారం ఉదయం ఏడుగంటల నుంచి రాత్రి ఆరు వరకు పోలింగ్ కొనసాగింది. ఉదయం నుంచి వాతావరణం కూడా చల్లగా ఉండడంతో ఓటర్లు కేంద్రాలకు పోటెత్తారు. వృద్ధులు, మహిళలతోపాటు యువత అధికసంఖ్యలో ఓటేసేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలిరావడంతో కేంద్రాల వద్ద సందడి కొనసాగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకే దాదాపు 50శాతం వరకు పోలింగ్ పూర్తవడం ఓటు చైతన్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. నల్లగొండ లోక్‌సభ స్థానానికి సాయంత్రం అయిదు వరకు 70.36శాతం పోలింగ్ నమోదైనట్లు పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన ప్రకటించారు.

వెల్లువెత్తిన ఓటు చైతన్యం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసేందుకు ఓటర్లు ఉదయం నుంచే క్యూలైన్లలో బారులు తీరారు. ప్రధానంగా యువత, వృద్ధులు, మహిళలు అధికసంఖ్యలో ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఉదయం ఆరుగంటల నుంచే కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిల్చున్నారు. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల నుంచే కాకుండా ముంబయి, పూణే ప్రాంతాల నుంచి కూడా సొంత గ్రామాలకు వచ్చి పోలింగ్‌లో పాల్గొనడం విశేషం. పట్టణాల్లో ఉదయంనుంచి సాయంత్రం వరకు పోలింగ్ స్థిరంగా కొనసాగితే, గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో పోలింగ్ పుంజుకుంది.

ఓటేసిన సీనియర్ సిటిజన్లు

ఈ సారి పోలింగ్‌లో ఉదయం నుంచే సీనియర్ సిటిజన్లు, యువత భారీగా పాల్గొన్నారు. ప్రధానంగా కొత్త ఓటర్లు ఉత్సాహంగా కేంద్రాల వద్దకు వచ్చి క్యూలైన్లలో నిలబడి ఓటేయడం గమనార్హం. సీనియర్ సిటిజన్లకు కేంద్రాల వద్ద వీల్‌చైర్లు, సహాయకులు ఏర్పాటు చేయడంతో వారు ఆటంకాల్లేకుండా ఓటేసి వెనుదిరిగారు.

ఓటుహక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ఈ లోక్‌సభ ఎన్నికల్లో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమ కుటుంబీకులతో కలిసి నల్లగొండలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి పద్మావతి ఉత్తమ్ కోదాడలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి తమ కుటుంబీకులతో కలిసి నాగార్జునసాగర్‌లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. మాజీమంత్రి గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి తన కుటుంబీకులతో కలిసి సూర్యాపేట జిల్లాకేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి తన స్వగ్రామం ఉరుమడ్లలో కుటుంబీకులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తమ సొంత ప్రాంతాల్లో ఓటుహక్కు వినియోగించుకున్నారు.

లెక్కింపు కేంద్రాలకు ఈవీఎంలు

నల్లగొండ లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలను పోలింగ్ పూర్తయ్యాక రాత్రికే నల్లగొండలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చారు. పట్టణశివార్లలో ఉన్న అనిశెట్టిదుప్పలపల్లిలోని ఎఫ్‌సీఐ గోదాముల వద్ద స్ట్రాంగ్‌రూమ్‌లను ఐదంచెల భద్రత నడుమ ఏర్పాటు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన స్ట్రాంగ్‌రూమ్‌లను సోమవారం పరిశీలించి అన్ని ఏర్పాట్లను పరిశీలించారు.

మొరాయించిన ఈవీఎంలు

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో పలుచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో ఆయా కేంద్రాల్లో అరగంట నుంచి గంటపాటు పోలింగ్‌కు అంతరాయం కలిగింది. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియాలోని పోలింగ్‌స్టేషన్ నెం.162లో ఈవీఎం మొరాయించగా, అరగంటపాటు పోలింగ్ నిలిచిపోయింది. నిడమనూరు మండలం బంకాపురం పోలింగ్ స్టేషన్ నెం.87లో ఈవీఎం పనిచేయకపోవడంతో గంటపాటు ఆలస్యమైంది. మాడ్గులపల్లి 245వ పోలింగ్ స్టేషన్ వద్ద వీవీప్యాట్లు పనిచేయకపోవడంతో కొంతసేపు అంతరాయం కలిగింది. చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో ఈవీఎం సతాయించడంతో గంటసేపు పోలింగ్ నిలిచింది. కట్టంగూరులో ఈవీఎం ప్యాట్లు పనిచేయలేదు. మర్రిగూడలో గంటపాటు ఈవీఎంల మరమ్మతుల కోసం పోలింగ్‌కు అంతరాయం కలిగింది. దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని డిండి మండలం దేవత్‌పల్లి తండాలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. దీంతో పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టే క్రమంలో ఒక మహిళ కిందపడి చేతి ఎముక విరిగింది. ఈ ఒక్క ఘటన మినహా జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు.

రాత్రివరకు కొనసాగిన పోలింగ్

పోలింగ్ సమయం ఆరుగంటల వరకు ముగిసినా అప్పటికే కేంద్రాల వద్ద ఉన్న ఓటర్లంతా ఓటేసేందుకు అనుమతించారు. దీంతో రాత్రి 7.30వరకు పలు చోట్ల పోలింగ్ కొనసాగింది. మొత్తంగా భారీగా ఓటింగ్ పోలవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



నల్లగొండ, కోదాడలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రులు వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పోటెత్తిన ఓటర్లు

మండుటెండల్లో తీవ్ర ఉత్కంఠ నడుమ కొనసాగిన లోక్‌సభ ఎన్నికల సమరం ప్రశాంతంగా ముగియడంతో అధికారయంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. ఈసారి లోక్‌సభ ఎన్నికలకు ఓటింగ్‌శాతం పెంచడంతోపాటు, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో కలెక్టర్ దాసరి హరిచందన, ఎస్పీ చందన దీప్తి మూడు నెలల పాటు నిర్వహించిన అవిరళ శ్రమ ఫలించింది. కొత్త ఓటర్ల నమోదుపై సీరియస్‌గా దృష్టి సారించిన కలెక్టర్ నమోదుతోపాటు, వారంతా ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రత్యేకంగా సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు విధిగా ఓటేసేలా ఉన్న అన్నివనరులను అందుబాటులోకి తెచ్చారు. వాటితో పాటు పోలింగ్‌శాతం పెంచే ఉద్దేశ్యంతో అవగాహన ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తంగా అనుకున్న ప్రకారం ఓటర్లు పోలింగ్‌కు తరలిరావడంతో పోలింగ్‌శాతం ఆశించిన రీతిలో పోలింగ్‌శాతం నమోదైంది. జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలను ముందే గుర్తించడంతో పాటు, రౌడీషీటర్ల బైండోవర్లు, అక్రమ మద్యం రవాణా అడ్డుకోవడంలో ఎస్పీ చందనదీప్తి నేతృత్వంలో పోలీసులు విజయవంతమయ్యారు. మూడు నెలల పాటు నిర్వహించిన కృషికిగాను సోమవారం జిల్లాలో ఒక్క ఘటన మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

ఓటింగ్‌శాతం పెరిగేందుకు దోహదపడిన కొత్త ఓటర్లు

జిల్లాలో ఈసారి కొత్త ఓటర్లు ఉత్సాహభరితంగా ఓట్లేసేందుకు బారులు తీరారు. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గంలో గత ఎన్నికలో 15,01,209 ఓట్లకు గాను 11,75,703 (78.70శాతం) ఓట్లు నమోదవగా, ఈసారి ఓట్ల సంఖ్య 17,25,465 ఓట్లకు చేరింది. ఎండలు తీవ్రంగా ఉండడంతో ఓట్లు తగ్గుతాయని భావించినా కొత్త ఓటర్లు, మహిళలు పోలింగ్‌కు రావడంతో సాయంత్రం ఐదింటి వరకు 70.36శాతం ఓట్లు నమోదయ్యాయి. ఈసారి పెరిగిన ఓట్లు అభ్యర్థుల్లో ఎవరికి ఉపయోగపడతాయనే అంశంలో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



బారులు తీరిన ఓటర్లు

గోదాముల్లో ఇబ్బందుల్లేకుండా చూడాలి

కలెక్టర్, రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన



ఓటేసేందుకు క్యూలైన్‌లో నిల్చున్న కలెక్టర్, గోదాంను తనిఖీ చేస్తున్న హరిచందన

నల్లగొండ, మే 13: పార్లమెంట్ ఎన్నికల ఈవీఎంలను భద్రపరుస్తున్న అనిశెట్టిదుప్పలపల్లి గోదాముల్లో, ఈవీఎం రిసెప్షన్ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. సోమవారం ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించారు. కౌంటింగ్ కేంద్రాల ఆవరణ మొత్తం పూర్తిస్థాయిలో లైటింగ్ ఏర్పాటు చేయాలని, పోలీస్ సెక్యూరిటీకి అవసరమైన షామియానాలు ఏర్పాటు చేయాలని, వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలన్నారు. ఈవీఎంలను స్వీకరించే సమయంలో సిబ్బందికి, సెక్టోరియల్ అధికారులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ : కలెక్టర్

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలోని 69వ పోలింగ్ కేంద్రంలో క్యూలైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ తర్వాత జిల్లాకేంద్రంలోని పలు కేంద్రాలను సందర్శించి ఓటర్లతో ముఖాముఖి మాట్లాడారు. ఓటర్లకోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. జిల్లాలో 61వేల మంది యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ద్వారా ఎప్పటికప్పుడు ఎన్నికల పోలింగ్ వెబ్‌క్యాస్టింగ్ ద్వారా పరిశీలించామన్నారు.

నల్లగొండ టౌన్: నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాకేంద్రంలోని చెన్నకేశవ మెమోరియల్ స్కూల్‌లో కలెక్టర్ ఎన్నికల నిర్వహణను పోలీస్ అధికారులతో తనిఖీ చేసి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తర్వాత ఈవీఎంలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపుపై పలు ఆదేశాలు జారీచేశారు. అనంతరం నల్లగొండ పార్లమెట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను భద్రపరిచే తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి గోదాములోని ఈవీఎం రిసెప్షన్ కేంద్రాలను సందర్శించారు. అక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.



ఈవీఎం రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ చందన దీప్తి

మామిడీలా

మామిడి రైతులకు రూ.100కోట్లు నష్టం

- అకాల వర్షంతో నష్టాల్లో మామిడి రైతులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 14వేల ఎకరాల్లో మామిడి సాగు
- అకాల వర్షం, ఈదురుగాలులతో 10వేల ఎకరాల్లో పంట నష్టం
- కిలో రూ.45నుంచి రూ.10కి తగ్గిన ధర

ఆరుగాలం కష్టం ప్రకృతి ప్రకోపానికి ఆవిరై పోతోంది. ఏడాదంతా కాపాడుకున్న పంటను రెండుమూడు రోజులు కురిసే అకాల వర్షాలు దెబ్బతీస్తున్నాయి. అకాల వర్షాలకు తోడు ఈదురుగాలుల బీభత్సంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. హోల్‌సేల్‌గా రూ.45కు కిలో చొప్పున విక్రయించాల్సిన కాయలను రూ.10కే విక్రయించి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. లాభాల మాటేమోగాని, పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేదిలేదని, చేసిన అప్పులు ఎలా తీర్చాలోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● కోదాడ



తోటలో రాలిన మామిడి కాయలను చూపుతున్న రైతు



తోటలో రాలిన మామిడి కాయలను చూపుతున్న రైతు

చేతికొచ్చిన పంట. మంచి గిట్టుబాటు ధర. ఈ ఏడాది ఫర్వాలేదు, లాభం వస్తుందనుకున్న రైతుల ఆశలు ఆవిరయ్యాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలు కంటి మీద కునుకు లేకుండా చేశాయి. లాభం సంగతి దేవుడెరుగు పెట్టిన పెట్టుబడి చేతికొస్తుందో, లేదోనని భయం వెంటాడుతోంది. ఇప్పటికే డిసెంబరు, జనవరి నెలల్లో కురిసిన మంచుతో పూత నిలవకపోవటం, కాయాల్సిన పంట కాయకపోవటంతో రైతన్న ఆందోళనగా ఉన్నాడు. ఈ క్రమంలో అంతో ఇంతో కాసిన కాయలతో ఎంతో కొంత ఫలసాయం వస్తుందనుకున్న సమయంలో ఈదురుగాలులు, అకాలవర్షంతో చేతికొచ్చిన పంట నేలపాలు కావటంతో ఉమ్మడి జిల్లా రైతులు లబోదిబోమంటున్నారు. ఈదురుగాలులు, వర్షంతో 80శాతం కాయలు నేలపాలైనట్లు అంచనా వేస్తున్నారు. దీంతో నిన్నటిదాక హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో ధర రూ.45 పలుకగా, నేలపాలైన కాయ ధర రూ.10కి తగ్గిందని వాపోతున్నారు. దీంతో పెట్టిన పెట్టుబడి వస్తుందో? రాదోనని? ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర తగ్గటంతో టన్నుకు రూ.35వేల చొప్పున, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రైతులకు సుమారు రూ.100,05,00,000 నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఈదురు గాలులు ఇలానే కొనసాగితే నష్టం మరింత పెరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. కాగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఎకరాకు రూ.35వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 14 వేల ఎకరాల్లో మామిడి సాగు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. గత మూడు రోజులుగా ఈదురుగాలులకు, వర్షంతో సుమారు 10వేల ఎకరాల్లో పంట నష్టం జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో రూ.100 కోట్ల నష్టం

అకాల వర్షం.. తగ్గిన ధరతో ఉమ్మడి జిల్లాలోని రైతులకు రూ.100,05,00,000 నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఒక ఎకరాలో 30 చెట్లు సాగు చేసినట్లు రైతులు చెబుతున్నారు. 15 సంవత్సరాల వయస్సు తోటలో చెట్ల పాదులు తీసేందుకు, దుక్కి, మందు, కోత కూలి, కౌలు కింద రూ.లక్ష వరకు ఖర్చు వస్తుంది. అంతా సక్రమంగా ఉంటే ఎకరాకు నాలుగు టన్నుల దిగుబడి వస్తుంది. టన్నుకు రూ.45వేల ధర వస్తే, ఎకరాకు రూ.1.80లక్షలు వస్తుంది. ఖర్చు రూ.లక్ష పోను ఎకరాకు రూ.80వేల లాభం వస్తుంది. కాగా అకాల వర్షంతో మూడు టన్నుల మేర కాయలు కింద పడినట్లు రైతులు పేర్కొంటున్నారు. దీంతో కింద పడిన కాయలను మార్కెట్‌కు తీసుకెళితే టన్ను కాయకు రూ.10వేలు వచ్చినట్లు పేర్కొంటున్నారు. దీంతో టన్నుకు రూ.45వేల చొప్పున మూడు టన్నులకు రూ.1.35లక్షలు రావాల్సి ఉండగా, రూ.30వేలు మాత్రమే వచ్చాయని చెబుతున్నారు. మిగతా టన్నుకు ఎంతో వస్తుందో చెప్పలేని దుస్థితి. దీంతో రైతులు అకాలవర్షంతో తీవ్రనష్టం చవిచూడాల్సి వచ్చిందని వాపోతున్నారు. ప్రభుత్వం రైతులు, కౌలు రైతుల మేలును దృష్టిలో ఉంచుకొని, నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

పెట్టుబడి వస్తుందో.. లేదో..



వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవటంతో డిసెంబరు, జనవరి నెలల్లో పూతను, కాసిన కాయలను నిలబెట్టేందుకు పెద్దమొత్తంలో మందులు వాడాల్సి వచ్చింది. అధిక మొత్తంలో మందులను వాడినా అనుకున్న మేర పూత నిలబడలేదు. దీంతో దిగుబడి ఎకరాకు 6నుంచి ఎనిమిది టన్నులు రావాలి. కానీ నాలుగు టన్నులకు మించి రాలేదు. దీనికితోడు అకాల వర్షం, కాయలు కిందపడటం, వ్యాపారులు ధర తగ్గించటంతో పెట్టుబడి, కౌలు వచ్చే పరిస్థితి లేదు. ఏమి చేయాలో పాలుపోవటం లేదు. ఆరుగాలం ఇంట్లో అందరం కష్టపడినా, పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి కోపానికి బలికావాల్సి వస్తుంది. కౌలు ఎలా చెల్లించాలో? తెలియని అయోమయ పరిస్థితి. ప్రభుత్వమే చొరవ తీసుకొని రైతులను ఆదుకోవాలి.

- షేక్ ఖాజా, కౌలు రైతు, కోదాడ

పట్నం వైపు పరుగులు



చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద వాహనాల రద్దీ

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతున్నారు. స్వగ్రామాల కు వెళ్లిన ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత తిరిగి సోమవారం సాయంత్రం నుంచి హైదరాబాద్ బాట పట్టారు. దీంతో పెద్దసంఖ్యలో వాహనాల తో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి రద్దీగా మారింది.

- చౌటుప్పల్ రూరల్, చౌటుప్పల్ టౌన్

హరిహరులకు శాస్త్రోక్త పూజలు



యాదగిరికొండపై శివలింగానికి అభిషేక పూజలు చేస్తున్న అర్చకుడు

పట్నం వైపు పరుగులు

● హైదరాబాద్‌కు తిరుగు పయనమైన ఓటర్లు ● జాతీయ రహదారిపై వాహనాల రద్దీ



చౌటుప్పల్ పంతంగి టోల్‌గేట్ వద్ద వాహనాల రద్దీ

చౌటుప్పల్ రూరల్, చౌటుప్పల్ టౌన్, మే 13: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నవారు హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతున్నారు. స్వగ్రామాలకు వెళ్లిన ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత తిరిగి సోమవారం సాయంత్రం నుంచి హైదరాబాద్ బాట పట్టారు. దీంతో పెద్దసంఖ్యలో వాహనాలతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి రద్దీగా మారింది. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేటు వద్ద అర కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచి గేటు దాటడానికి 15 నిమిషాల సమయం పట్టింది. 16 గేట్లకు గాను 10గేట్ల ద్వారా హైదరాబాద్ వైపునకు వెళ్లే వాహనాలను పంపుతున్నారు. సాధారణ రోజుల్లో నిత్యం 30 నుంచి 35 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సోమవారం తిరుగు పయనంలో 45 వేల వాహనాలు హైదరాబాద్ వైపునకు వెళ్లినట్లు టోల్‌గేట్ సిబ్బంది తెలిపారు. అర్ధరాత్రి వరకు వాహనాల రద్దీ కొనసాగింది. పెద్దసంఖ్యలో వాహనాలు వస్తుండడంతో రోడ్డు పక్కన ఉన్న హోటళ్లు వాహనాలతో కిటకిటలాడాయి. బస్సుల కోసం ప్రజలు బస్టాప్‌ల వద్ద గంటల తరబడి ఎదురు చూశారు. చౌటుప్పల్ మండలంలోని జాతీయ రహదారి సోమవారం మధ్యాహ్నం తర్వాత ఊపిరి పీల్చుకుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే జాతీయ రహదారిపై ఏపీ ఓటర్ల వాహనాల రద్దీ నాలుగు రోజుల పాటు కొనసాగింది. అయితే సోమవారం ఉదయం జాతీయ రహదారి కొన్ని గంటల పాటు నిర్మానుష్యంగా కన్పించినా ఓట్లు వేసిన ఏపీ ప్రజలు సాయంత్రం హైదరాబాద్‌కు తిరుగు పయనం కావడంతో రహదారిపై మళ్లీ వాహనాల రద్దీ పెరిగింది.


చౌటుప్పల్ పట్టణం నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న వాహనాలు

భువనగిరి సిగలో..
వికసించిన పద్మాలు

▸ ఈ ఏడాది కేతావత్ సోమ్‌లాల్‌నాయక్, కూరెళ్ల విఠలాచార్య, స్తపతి ఆనందాచారి వేలుకు పద్మశ్రీ అవార్డులు ▸ సామాజిక సేవలో రావి నారాయణరెడ్డికి గతంలో పద్మ విభూషణ్ అవార్డు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏటా ప్రకటించే భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో పద్మశ్రీ అవార్డు ఒకటి. ఈ అవార్డులు మూడు విభాగాల్లో ఇస్తారు. పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులు ఇస్తారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు ఈ సంవత్సరం మూడు పద్మశ్రీ అవార్డులు దక్కాయి. స్వతంత్ర సేనాని భువనగిరి మండలం బొల్లేపల్లిలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన రావి నారాయణరెడ్డికి మరణానంతరం 1992లో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డు ప్రకటించింది. భువనగిరి మండలం ఆకుతోటబావితండాకు చెందిన కేతావత్ సోమ్‌లాల్‌నాయక్ భగవద్గీతను బంజారా భాషలోకి అనువదించడంతో సాహితీవేత్తగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు అందజేసింది. రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కూరెళ్ల విఠలాచార్య తన సొంతింటిని గ్రంథాలయంగా మార్చి రెండు లక్షలకు పైగా పుస్తకాలు సమకూర్చి సమాజానికి అంకితం చేశారు. సాహితీవేత్త సమాజానికి అంకితం చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డు ప్రదానం చేసింది. ఆలయ శిల్ప నిర్మాణ శాస్త్రంలో డాక్టర్ ఆనందాచారి వేలు తిరుపతి శిల్ప కళాశాలలో శిక్షణ పొంది దేవాదాయ శాఖలో అంచెలంచెలుగా ప్రధాన స్తపతి, సలహాదారుగా విధులు నిర్వహించారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, యాదాద్రి ఆలయ గోపురాల పునర్నిర్మాణంలో తన శిల్ప కళా నైపుణ్యాలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మ శ్రీ అవార్డు అందజేశారు.

- భువనగిరి రూరల్

స్తపతి ఆనందాచారి వేలు

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాకు చెందిన స్తపతి డాక్టర్ ఆనందాచారి వేలు తన చిన్నతనం నుంచే చిత్రాలు, బొమ్మలు గీస్తూ ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యుల మన్ననలను పొందారు. అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ఆలయ శిల్ప నిర్మాణ శాస్త్రంలో ప్రవీణ్యం పొందారు. తిరుపతి శిల్ప కళాశాలలో శిక్షణ పొందిన ఆయన దేవాదాయ శాఖలో ప్రధాన స్తపతి, సలహాదారుడిగా విధులు నిర్వహించారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, యాదాద్రి ఆలయ గోపురాల పునర్నిర్మాణంలో తన శిల్ప కళా నైపుణ్యాలను ప్రదర్శించారు. దేవాదాయ శాఖ ప్రధాన స్తపతిగా 2010 సంవత్సరంలో రిటైర్ అయిన ఆయనకు ప్రభుత్వం రెండు సంవత్సరాల పొడగింపుతో సలహాదారుడిగా నియమించింది. ఆ తర్వాత ఆయన యాదాద్రి ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వాములై అపురూప శిల్పాలతో ప్రకార మండపాలు, సప్త గోపురాల నిర్మాణం చేపట్టారు. ఆలయ శిల్ప కళలో అత్యంత ప్రతిభ కనబర్చిన ఆనందాచారి వేలును కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 25న పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఈ నెల 9న ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ నుంచి పద్మశ్రీ అవార్డును అందుకున్నారు.


అవార్డు అందుకుంటున్న స్తపతి వేలు

కేతావత్ సోమ్‌లాల్‌నాయక్

భువనగిరి మండలం ఆకుతోట బావితండాకు చెందిన కేతావత్ సోమ్‌లాల్‌నాయక్ నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఆయన 701 శ్లోకాల ద్వారా భగవద్గీతను బంజారా బాషలోకి అనువదించా రు. అనువాదం పూర్తయిన 20ఏళ్ల తర్వాత బంజారా భగవద్గీత 2014 సంవత్సరంలో ప్రచురితమైంది. భగవద్గీతను అనువదించినందుకు గాను సోమ్‌లాల్‌నాయక్‌కు కేంద్ర ప్రభుత్వం 2024 జనవరి 25వ తేదీన ఆయనను పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది. 2024 ఏప్రిల్ 22వ తేదీన ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ నుంచి ఆయన అవార్డు అందుకున్నారు.


రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకుంటున్న కేతావల్ సోమ్‌లాల్ నాయక్

డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించిన కూరెళ్ల విఠలాచార్య తన సొంత ఇంటినే గ్రంథాలయంగా మార్చారు. అందులో రెండు లక్షలకుపైగా పుస్తకాలను సమకూర్చి సమాజానికి అంకితం చేశారు. సాహిత్య ప్రజాసేవ అందిస్తున్న విఠలాచార్యను మన్‌కి బాత్ కార్యక్రమంలో 2021 సంవత్సరం లో ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల దాశరథ పురస్కారంతో తెలంగాణ ప్రభుత్వం విఠలాచార్యను గౌరవించింది. ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం ఆయన కు పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ నెల 9వ తేదీన ఢిల్లీ లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆయనకు పద్మశ్రీ అవార్డు ప్రదానం చేశారు.


ఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకుంటున్న కూరెళ్ల విఠలాచార్య

పద్మవిభూషణుడు రావి నారాయణరెడ్డి

భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో 1908 సంవత్సరంలో రావి గోపాల్‌రెడ్డి, వెంకటరమణమ్మ దంపతులకు జన్మించారు రావి నారాయణరెడ్డి. తన 20వ ఏటా భూస్వామ్య కుటుంబ విలాస జీవితాన్ని తృణప్రాయంగా భావించి స్వాతంత్ర పోరాటంతో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. 1928లో ఆంధ్ర మహాసభకు సభ్యుడిగా, 1941, 1944, 1945లో అధ్యక్షుడిగా కొనసాగి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. 1934 సంవత్సరంలో మహాత్మాగాంధీ చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమంలో దేశ పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భర్తను చూసేందుకు వచ్చిన అతని సతీమణి సీతమ్మ వంటిపై ధరించిన 50తులాల బంగారు ఆభరణాలను ఉద్యమ నిర్వాహణకు విరాళంగా ఇచ్చారు. 1952లో జరిగిన భారత దేశ మొదటి సార్వత్రిక ఎన్నికల్లో పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్(పీడీఎఫ్) అభ్యర్థిగా పోటీ చేసి 3,09,162 ఓట్లు సాధించి దేశంలోనే అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కంటే భారీ మెజార్టీ సాధించిన వ్యక్తిగా నిలిచారు. 17-04-1952న మొట్టమొద టి స్వాతంత్ర్య భారత పార్లమెంట్‌ను రావినారా యణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. 1952, 1962లో నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా, 1957 సంవత్సరంలో భువనగిరి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టారు. 1967 లో స్వచ్ఛందంగా రాజకీయాలకు విరమణ ప్రకటించి నిస్వార్థ జాతీయ స్థాయి నేతగా పేరొందారు. 1991 సెప్టెంబరు 7వ తేదీన రావినారాయణరెడ్డి కనుమూశారు. నిడారంబర జీవితం సామాజిక సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1992 సంవత్సరంలో పద్మవిభూషన్ అవా ర్డు ప్రకటించింది. ఆయన సతీమణి సుశాలమ్మకు ప్రదానం చేశారు.



హరిహరులకు విశేష పూజలు

భువనగిరి అర్బన్, మే 13: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కొండపై సోమవారం హరిహరులకు విశేష పూజలు కొనసాగాయి. స్వయంభు స్వామి అమ్మవారికి వైష్ణవ పాంచరాత్రాగమరీతిలో, అనుబంధం ఆలయంగా కొనసా గుతున్న పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామివారికి శివాలయంలో స్ఫటిక మూ ర్తులకు శైవాగమ శాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ప్రధానాల యంలో సుప్రభాత సేవతో స్వామిఅమ్మవారలను మేల్కొలిపిన అర్చకస్వాములు మూల మూర్తులను వేదమంత్ర పఠనాలు, పంచామృతాలతో అభిషేకించి, తులసీదళాలతో అర్చించారు. అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించిన పూజారులు విశ్వక్సేనుడికి తొలి పూజలు చేపట్టి సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం అలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు ఆగమశాస్త్రరీతిలో కొనసాగాయి. శివా లయంలోని ముఖమండపంలో స్ఫటికమూర్తును అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. శివపార్వతుల ఉత్స మూర్తులకు పట్టు వస్త్రాలు, వజ్రవైడూర్యాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు. భక్తుల రద్దీ సాధారణంగా ఉందని అధికారులు తెలిపారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.24,71,283లఆదాయ సమకూరినట్లు ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.


ప్రధానాలయంలో నిత్య కల్యాణ పూజల్లో పాల్గొన్న పూజారులు

జవహర్ నవోదయ ఫలితాలు విడుదల

పెద్దవూర, మే 13: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చలకుర్తి క్యాంప్ జవహర్ నవోదయ విద్యాలయలో 2023- 24 విద్యా సంవత్సరం 10, 12 తరగతుల పరీక్షా ఫలితాలు విడుదలైనట్లు ప్రిన్సిపాల్ ఆర్.నాగభూషణం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతిలో 80 మందికిగాను 80 మంది (వంద శాతం) ఫలితాలు సాధించినట్లు, కుర్ర కృష్ణప్రసాద్ 97శాతంతో మొదటి ర్యాంకు, పంతంగి అఖిలేష్ 96శాతంతో 2వ ర్యాంకు, బుర్ర శిరీష 95శాతంతో 3వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. 12వ తరగతి ఫలితాల్లో 28 మందికిగాను 28 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆలేటి స్టాలిన్ 91 శాతంతో మొదటి ర్యాంకు, రమావత్ మహేందర్ 90శాతంతో 2వ ర్యాంకు, ఎల్క కౌశిక్ 85శాతంతో 3వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. చలకుర్తి నవోదయలో చదివిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో అత్యుత్తమ ఫలితాలు సాధిచడం పట్ల ప్రిన్సిపాల్ ఆర్.నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు అభినందించారు.



కుర్ర కృష్ణప్రసాద్, ఆలేటి స్టాలిన్

ఈనెల 17న బ్రహ్మాండమైన విడుదల



CONTACT - 9849703118

ఈనెల 17న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

CONTACT - 7799172022

ఈనెల 17న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SHIVA SAI FILMS

ఈనెల 17న బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట

NTR CINEMAS & RUSHIKESHWR FILMS 9030161717, 9849076540

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

విజయ తీరాలకు చేరేదెవరో?

● ఫలితం తేలేది 22 రోజుల తర్వాతే ● జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ● జూన్ 2 సాయంత్రం 6.30 తర్వాత ఎగ్జిట్ పోల్స్ ● అప్పటి వరకు అభ్యర్థులలో నరాలు తెగేంత ఉత్కంఠ

భువనగిరి టౌన్, మే 13: పార్లమెంట్ ఎన్నికల సమరం సోమవారం సాయంత్రం 6 గంటలతో ముగిసింది. అభ్యర్థుల రాజకీయ భవిష్యత్తు ఈవీఎంలలో నిక్షిప్తమైంది. విజయ తీరాలకు చేరేదెవరో మాత్రం జూన్ 4వ తేదీ మధ్యాహ్నానికి తేలనుంది. దీంతో 22రోజుల పాటు అభ్యర్థులు, పార్టీల నాయకులు, మద్దతుదారులలో నరాలు తెగేంత ఉత్కంఠకు గురవుతుండగా, తాము ఓటు వేసిన అభ్యర్థి గెలుస్తాడో లేదోనని ఓటర్లలో ఆసక్తి నెలకొంది. ఎగ్జిట్ పోల్స్‌ను కూడా జూన్ 2 సాయంత్రం 6.30 గంటల తర్వాతనే విడుదల చేయాలని ఎలక్షన్ కమిషన్ ఇప్పటికే ఆదేశించిన నేపథ్యంలో అభ్యర్థుల గెలుపు, ఓటములను అంచనా వేసేందుకు పలువురు పలు మార్గాలలో ప్రయత్నాలు చేస్తున్నారు. అభ్యర్థులు, పార్టీలు పోలింగ్ రోజున విస్తృతంగా సర్వేలు చేయించి గెలుపు ఓటములపై అంచనాలకు వస్తున్నారు. అయినప్పటికీ సర్వే ఫలితాలు వందశాతం నిజమయ్యే పరిస్థితులు తక్కువగా ఉండడంతో అందరికంటే ఎక్కువగా అభ్యర్థుల్లో గుబులు క్రమేపీ పెరిగే అవకాశాలు ఉంటాయి. ఎన్నికలు జరిగిన నాటితో పోలిస్తే కౌంటింగ్ తేదీ సమీపిస్తున్నా కొద్ది చర్చల తీరు, అంచనాలపై ఊహాగానాలు మారుతుంటాయి. ఆ ఊహాగానాలు ఈవీఎంలలో సంక్షిప్తమైన ఓట్లపై ఎలాంటి ప్రభావం చూపే అవకాశాలు లేనప్పటికీ, ఎన్నికల ఫలితాలపై ఆసక్తి చూపే వారిలో బీపీ, ఆవేశాలు, ఉత్కంఠ హెచ్చు తగ్గులవుతుంటాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పోలీసు శాఖ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సెంట్రల్ ఇంటలీజెన్స్ నివేదికల ఆధారంగా గెలుపు ఓటములను అంచనా వేయనుండగా మిగితా ప్రతిపక్ష పార్టీలు మాత్రం సొంతంగా నియమించుకున్న సర్వే బృందాల నివేదికలపై ఆధార పడ్డాయి. పార్టీలతో నిమిత్తం లేకుండా పలువురు అభ్యర్థులు సొంత టీంల ద్వారా ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి సర్వే చేయించగా పోలింగ్ రోజున కూడా నియోజకవర్గమంతటా సర్వే చేయించారు. సర్వే బృందాల నివేదికల ఆధారంగా ఎన్నికల రోజు సోమవారం అభ్యర్థులు, నాయకులు గెలుపు కోసం తుది విడత ప్రయత్నాలు చేయడం గమనార్హం.


యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటేసేందుకు వచ్చిన ఓటర్లు

గుర్రంపై వచ్చి ఓటు వేసి..


గుర్రంపై వస్తున్న మాజీ సర్పంచ్

మేళ్లచెర్వు: సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలంలోని రేబల్లె గ్రామ మాజీ సర్పంచ్ ఇనుప కుంతికెల నర్సింహమూర్తిశర్మ తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి గుర్రంపై వచ్చారు. అందరిలో వినూత్నంగా ఉండేందుకే గుర్రంపై వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నానని ఆయన తెలిపారు. తమ పూర్వీకుల నుంచి గుర్రపు స్వారీ అలవాటు ఉండడంతో గుర్రంపై వచ్చి ఓటు వేసానని తెలిపారు.

యూఎస్ నుంచి పోలింగ్ స్టేషన్‌కు..


మేఘన

మిర్యాలగూడ టౌన్: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన రుద్రోజు మేఘన యూఎస్(అమెరికా) నుంచి వచ్చి ఓటేసింది. గతేడాది అమెరికా వెళ్లిన మేఘన న్యూయార్క్ ఆల్బనీ యూనివర్సిటీలో ఎంఎస్ చదువుతోంది. రెండవ సెమిస్టర్ అనంతరం యూనివర్సిటీ సెలవులు ప్రకటించడంతో ఇండియా వెళ్లాలని భావించింది. సోమవారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన మేఘన మధ్యాహ్నం మిర్యాలగూడ చేరుకుని రైల్వేస్టేషన్ రోడ్డులోని 88వ పోలింగ్ కేంద్రంలో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంది.


కళావతి

మోత్కూరు: ఉన్నత చదువుల కోసం మోత్కూరు జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి పెద్దకూతురు తరుణి అమెరికా వెళ్లింది. ఆమెకు తొలిసారి ఓటు హక్కు లభించింది. ఆమె ఈ నెల 17న ఇండియాకు రావాల్సి ఉండగా తన ఓటు హక్కు వినియోగించుకోవాలన్న సంకల్పంతో ఈ నెల 12న హైద్రాబాదుకు వచ్చింది. సోమవారం తన స్వగ్రామం అనాజిపురం వచ్చి ఆమె చెల్లి విశాలక్షితో కలిసి ఓటు హక్కు వినియోగించుకుంది.

ఓటు వేసిన నాలుగు తరాలు



● యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరుకు చెందిన ఉల్లి సక్కుబాయి(85), ఆమె కుమార్తె చొల్లేటి కళావతి(60), సరస్వతి కుమార్తె ఉల్లి శివరంజని(40), ఆమె కుమార్తె హంపి(19) ఇలా... నాలుగు తరాల కుటుంబం మోత్కూరులో తమ ఓటు హక్కు వినియోగించుకుంది.

తొమ్మిది పదులు దాటినా..



● తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పెన్నా అనంతరామశర్మ 90సంవత్సరాల వయసులోనూ కట్టంగూరు మండలం పిట్టంపల్లి గ్రామంలో తన ఓటుహక్కు వినియోగించుకున్నారు.

ఓటేసిన ప్రముఖులు..

● నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన క్యూలైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలోని చెన్నకేశవ మెమోరియల్ స్కూల్‌లోని 69వ పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ ఓటు వేశారు. ఎకో ఫ్రెండ్లీ పోలింగ్ కేంద్రం అందరినీ ఆకట్టుకుంది. పోలింగ్ కేంద్రం ఆవరణలో ఏర్పాటుచేసిన అరటి బోదెలు, పూల మొక్కలు, చిలకల బొమ్మలు ఓటర్లకు స్వాగతం పలికాయి.

● శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమ కుటుంబీకులతో సహా నల్లగొండలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి పద్మావతి ఉత్తమ్ కోదాడలో ఓటుహక్కు వినియోగించుకున్నారు.

ఈవీఎంపై సిరా చుక్క.. నాయకుల అభ్యంతరం

రాజాపేట: యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలంలో 40 బూత్‌లను ఏర్పాటు చేశారు. మండలంలోని సింగారం గ్రామంలో 40నిమిషాల పాటు పోలింగ్‌ను ఆపేశారు. 2.50గంటల నుంచి 3.30 గంటల వరకు పోలింగ్ నిలిచిపోయింది. పోలింగ్‌స్టేషన్లలోని 86 బూత్‌లో ఈవీఎంలపై ఎన్నికల గుర్తులో చేతి గుర్తుపై సిరా మరక ఉండడంపై బీజేపీ నేతలు అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఈవీఎంలో సిరా మరక ఉన్న గుర్తుపై ఓటు వేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించి ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడంతో 40నిమిషాల పాటు పోలింగ్ నిలిపివేసి సరి దిద్దడంతో సమస్య సద్దుమనిగి తిరిగి పోలింగ్ ప్రారంభించారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు రీ పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు.

వలిగొండ: మండల కేంద్రంలో 255 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మోరాయించడం వల్ల ఓటింగ్ 30 నిమిషాలు ఆలస్యమైంది.

మొరాయించిన ఈవీఎంలు

చిట్యాలరూరల్: నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, నేరడ గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ కొద్దిసేపు నిలిచిపోయింది. అధికారులు వెంటనే సరిచేశారు. మండలంలోని గుండ్రాంపల్లిలోని 62వ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రారంభమైన కాసేపటికే ఈవీఎంలు మొరాయించడంతో అక్కడ గంటసేపు పోలింగ్ నిలిచింది. తర్వాత ఈవీఎంలను సరిచేయడంతో యథావిధిగా పోలింగ్ కొనసాగింది.

హాలియా: సాగర్ నియోజకవర్గ పరిధిలోని హాలియా పట్టణంలో 162 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మోరాయించడంతో కొద్ది సేపు పోలింగ్ ఆలస్యం అయింది. ఆతరువాత ఎన్నికల సిబ్బంది ఈవీఎంను మార్చికొత్త ఈవీఎంను ఏర్పాటు చేయడం వల్ల పోలింగ్ యధావిధిగా కొనసాగింది. పెద్దవూర మండలంలోని రామన్నగూడెంలో 81 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మోరాయించడం వల్ల 20 నిమిషాల పాటు పోలింగ్ ఆలస్యం అయింది. నిడమనూరు మండలంలోని బంకాపురం గ్రామంలో 87వ బూత్‌లో ఈవీఎం మోరాయిండంతో అరగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది.

చౌటుప్పల్ టౌన్: మునిసిపాలిటీలోని లింగోజీగూడ లో గల 27 వ పోలింగ్ బూత్ లో 40 నిమిషాల పాటు ఈవీఎం మొరాయించింది. దీంతో ఉదయం 7.40 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది.

మర్రిగూడ: నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలో తమడపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు ఉదయం 7గంటల నుంచి 8గంటల వరకు ఈవీఎం మోరాయించడంలో ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులు, యువత కూర్చున్నారు. అధికారులు స్పందించి రెండు కేంద్రాల్లో ఈవీఎంలను ఏర్పాటు చేసి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తిరిగి కొత్త ఈవీఎంలను ఏర్పాటు చేసి ఓటు వేసుకునే విధంగా ఏర్పాటు చేశారు.

ఆత్మకూరు(ఎం): యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని ఖప్రాయిపల్లి, టీ,రేపాక పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలు మొరాయించాయి. టీ రేపాకలో ఈవీఎం మొరాయించగా స్పేర్ ఈవీఎంతో ఓటింగ్ నిర్వహించారు. దీంతో ఇక్కడ సుమారు 20 నిమిషాలు పోలింగ్ ఆగింది. ఖప్రాయిపల్లి పోలింగ్ కేంద్రంలో చివరగా ఇద్దరు ఓటర్లు ఓటువేయడానికి ఉండగా ఈవీఎం మొరాయించింది, అధికారులు వచ్చి ఇక్కడ కూడా స్పేర్ ఈవీఎంతో పోలింగ్ పూర్తిచేశారు. ఈవీఎం మొరాయింపుతో సుమారు 45 నిమిషాలు ఆలస్యమైంది.

పాలకవీడు: సూర్యాపేట జిల్లా పాలకవీడు శూన్యపహాడ్ గ్రామంలోని బూత్‌నెంబరు 53లో మాక్ పోలింగ్ సమయంలో ఈవీఎం మొరాయించింది. ఏజెంట్‌లు తమ తమ గుర్తులకు ఓటు వేసే సమయంలో నోటాకు పడుతుండడంతో టెక్నికల్ సిబ్బందిని పిలిపించి మరమ్మతులు చేయించారు.

పెన్‌పహాడ్: సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలోని జల్మాల్‌కుంట తండాలో ఈవీఎం గంటసేపు మొరాయించడంతో ఓటర్లు ఆందోళనకు దిగారు. స్పందించిన ఎన్నికల సిబ్బంది హుటాహుటిన వెళ్లి సమస్యను పరిష్కరించారు.

సూర్యాపేట రూరల్: సూర్యాపేటజిల్లా సూర్యాపేట మండలం పిల్లలమర్రిలో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్‌కు కొద్ది సేపు అంతరాయం ఏర్పడింది.

నేరేడుచర్ల: మండలంలోని కల్లూరు గ్రామంలో ఈవీఎం మొరాయించడంతో 8.30వరకు పోలింగ్ ప్రారంభం కాలేదు. ఫత్తేపురం పోలింగ్ కేంద్రంలోని ఈవీఎం వద్ద చీకటిగా ఉండడంతో విద్యుత్ బల్బును ఏర్పాటు చేశారు.

సోషల్‌మీడియాలో వీవీప్యాడ్ స్లిప్.. యువకుడిపై కేసునమోదు

మిర్యాలగూడ అర్బన్: ఓటుహక్కు వినియోగించుకున్న ఓ యువకుడు వీవీప్యాడ్‌లోని పోలింగ్‌స్లిప్‌ను ఫొటోతీసి వాట్సాప్ స్టేటస్‌లో పెట్టాడు. సోమవారం ఉదయం జరిగిన ఈ సంఘటనపపై రూరల్ పోలీసులు ఆరా తీసి యువకుడి వివరాలు తెలుసుకున్నారు. పోలీసుల విచారణలో మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలోని 164 పోలింగ్ స్టేషన్‌లో ఓటువేసిన వస్కుల మధు అనే యువకుడిగా రూరల్‌పోలీసులు గుర్తించారు. పోలింగ్‌స్టేషన్ పీవో నారయ్య ఫిర్యాదు మేరకు ఎన్నికల నియమావళి నిబంధనల ఉల్లంఘన చట్టం కింద సదరు యువకుడు మధుపై కేసు నమోదు చేసినట్లు సీఐ వీరబాబు తెలిపారు.

మిర్యాలగూడలో టెండర్‌ఓటు వేసిన దంపతులు


టెండర్ ఓటు వేస్తున్న దంపతులు

మిర్యాలగూడ అర్బన్: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన దంపతులిద్దరూ టెండర్ ఓటు ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని సీతారాంపురం కాలనీకి చెందిన ఇక్కు లక్ష్మీనారాయణ, ఉమారాణి దంపతులకు స్థానిక నవజీవన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 74పోలింగ్‌బూత్‌లో ఓటు ఉంది. అయితే మధ్యాహ్నం సదరు దంపతులిద్దరు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లగా అప్పటికే వారిద్దరి ఓట్లు పోలైనట్లు పోలింగ్ అధికారి తెలిపారు. ఈ విషయాన్ని ప్రిసైడింగ్ అధికారి దృష్టి తీసుకెళ్లగా 7(బీ)ఫాం జారీ చేసి టెండర్‌ఓటు జారీచేయగా, సదరు దంపతులు బ్యాలెట్ పత్రాలపై ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా 74పోలింగ్ బూత్‌లో జరిగిన ఈ సంఘటనపై అధికారులు విచారణ జరుపుతున్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ


గాయపడిన మహిళ

డిండి: నల్లగొండ జిల్లా డిండి మండలంలో సమస్యాత్మక గ్రామమైన దేవత్‌పల్లితండాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు పార్టీల కార్యకర్తలు పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. ఈ క్రమంలో భయంతో పరిగెత్తిన రమావత్ మారి కిందపడిపోవడంతో ఆమె చేయి విరిగింది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం దేవరకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తండాలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాజు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓటమి భయంతోనే మద్యం, డబ్బు పంపిణీ

● భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్


రామన్నపేటలో విలేకరులతో మాట్లాడుతున్న భువనగిరి సీపీఎం అభ్యర్థి జహంగీర్

రామన్నపేట, మే 13: ఓటమి భయంతోనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు నీచ రాజకీయాలు ఒడికట్టాయని, విచ్చలవిడిగా డబ్బు, మద్యాన్ని పంపిణీ చేశాయని భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ. జహంగీర్ ఆరోపించారు. యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో ఎన్నికల సరళిని పరిశీలించిన అనంతరం రామన్నపేటలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను ప్రలోభాలకు గురి చేశాయని, గ్రామాల్లో మద్యం, డబ్బులు పంపిణీ చేస్తున్నా పోలీసులు, ఎన్నికల అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. ఓటమి భయంతోనే ఆ పార్టీలు డబ్బు రాజకీయాలను నమ్ముకున్నారని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. పోచంపల్లి మండలం కనుముకులలో రైతులు పంటకు బి గ్రేడ్ ధర ఇస్తున్నారని నిరసన వ్యక్తం చేశారని కొద్దిసేపు పోలింగ్‌లో పాల్గొనలేదన్నారు. ప్రభుత్వాలు రైతుల ఆవేదన గుర్తించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో పలు చోట్ల సాంకేతిక లోపం తలెత్తడంతో ఈవీఎంలు మొరాయించాయని ఓటర్లు ఇబ్బందులు పడ్డారని ఇది ఎన్నికల కమిషన్ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఆయన వెంట సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జెల్లల పెంటయ్య, గడ్డం వెంకటేశం, పట్టణ కార్యదర్శి గాదె నర్సింహ, నాయకులు గొరిగె సోములు, కందుల హనుమంతు, సత్యం, మునుకుంట్ల లెనిన్, రాసాల రమేష్, కుందూరు వెంకన్న, పిట్టల శ్రీనివాస్, అశోక్, వేముల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మేమూ ఓటేశాం..

లోక్‌సభ ఎన్నికల్లో కొత్త ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమకు ఓటు హక్కు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. తాము నిర్భయంగా ఓటు వేశామని తెలిపారు.

మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకున్నా



మొదటి సారిగా ఓటు హక్కు వినియోగించుకోవడం కొత్త అనుభూతినిచ్చింది. ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యతగా భావించి ఓటు వేశాను. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైందనే విషయాన్ని అందరూ గుర్తించాలి. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యతగా గుర్తించి ఓటు వేయాలి.

కంచర్ల అభినవరెడ్డి, కొండమల్లేపల్లి, నల్లగొండ జిల్లా

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నా



మొదటి సారిగా ఓటు హక్కును ప్రజాస్వామ్య పద్ధతిలో వినియోగించుకోవడం సంతోషంగా ఉంది. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేశా.

నిమ్మనగోటి కావ్యశ్రీ, శాలిగౌరారం మండలం గురజాల గ్రామం.

రాజ్యాంగ బద్ధంగా ఓటు హక్కు వినియోగించుకున్నాను



రాజ్యాంగ బద్ధంగా సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారా లభించింది. నూతనంగా ఓటు వేయడం వల్ల తాను భారతదేశ పౌరుడిగా చాలా సంతోష పడ్డా. అందరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.

గద్దపాటి శివసాయి, శాలిగౌరారం మండలం, శాలిలింగోటం గ్రామం.

ఆస్పత్రి నుంచి నుంచి పోలింగ్ బూత్‌కు



● యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లికి చెందిన మెరుగు యతినందం అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆస్పత్రి వైద్యుల సహకారంతో పోలింగ్ కేంద్రం 168 పోలింగ్ బూత్‌లో ఓటును సద్వినియోగం చేసుకున్నాడు.

● **భువనగిరి రూరల్:** భువనగిరి మండలంలోని గౌస్‌నగర్‌లోని 31పోలింగ్ స్టేషన్‌లో సాంకేతిక కారణంగా ఈవీఎం 10 నిమిషాల పాటు మొరాయించడంతో అధికారులు వెంటనే మరమ్మతులు చేశారు. పోలింగ్ యథావిధిగా కొనసాగింది.


నల్లగొండలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి వెంకట్‌రెడ్డి


నాగార్జునసాగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న జానా, రఘువీర్‌రెడ్డి


నల్లగొండలో ఓటు హక్కు వినియోగించుకున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

ఓటు వేసిన ప్రముఖులు

లోక్‌సభ ఎన్నికల్లో ప్రముఖులు తమ కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమ కుటుంబసభ్యులతో కలిసి నల్లగొండలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కోదాడలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. సీఎల్పీ మాజీ నాయకుడు కుందూరు జానారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి నాగార్జునసాగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. నల్లగొండ జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం ఆకట్టుకుంది. అరటి ఆకులు, బెలూన్స్, పూలతో అలంకరించి, పచ్చిక బయళ్ల ఏర్పాటు చేశారు. గ్రీన్ కార్పెట్ల ద్వారా స్వాగతం పలికారు.


నల్లగొండలో ముస్తాబు చేసిన ఎకో ఫ్రెండ్లీ పోలింగ్ కేంద్రం


చిట్యాల: నేరడలో ఓటు వేసి వస్తున్న వృద్ధ దంపతులు


నల్లగొండలో అరటి ఆకులతో ముస్తాబు చేసిన ఎకో ఫ్రెండ్లీ పోలింగ్ కేంద్రం


యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో ముస్తాబు చేసిన పోలింగ్ కేంద్రం



నల్లగొండలో ఓటు వేసిన కుటుంబం








ఓటు హక్కు వినియోగించుకున్న భువనగిరి, నల్లగొండ ఎంపీ అభ్యర్థులు క్యామ మల్లేష్, కంచర్ల కృష్ణారెడ్డి(బీఆర్ఎస్), ఎండీ. జహంగీర్(సీపీఎం), చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కుందూరు రఘువీర్‌రెడ్డి (కాంగ్రెస్), బూర నర్సయ్యగౌడ్, శానంపూడి సైదిరెడ్డి(బీజేపీ)

ఓటేసిన ప్రముఖులు


నకిరేకల్‌లో ఓటు వేసినట్లు సిరా చూపిస్తున్న ఎమ్మెల్యే వీరేశం దంపతులు


దేవరకొండలో ఎమ్మెల్యే బాలునాయక్ దంపతులు


దేవరకొండలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్


నల్లగొండలో మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్


సాగర్‌లో కుందూరు జానారెడ్డి దంపతులు


హాలియాలో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్


నల్లగొండలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి దంపతులు


నార్కట్‌పల్లి: నక్కలపల్లిలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి


తిప్పర్తిలో ఓటు వేసినట్లు సిరా చూపిస్తున్న ఎంపీపీ నాగలక్ష్మి


మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు


మిర్యాలగూడలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్


మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి



మిర్యాలగూడలో మునిసిపల్ చైర్మన్ భార్గవ్ దంపతులు, మాజీ ఎమ్మెల్సీ భారతీరాగ్యానాయక్, స్కైలాబ్‌నాయక్



మునుగోడులో ఓటు వేసిన కైలాష్‌నేత, జాజుల శ్రీనివాస్‌గౌడ్ దంపతులు


హాలియాలో మొదటిసారి ఓటు వేసిన మెడికో అనూహ్య


మిర్యాలగూడలో ఓటు వేసి సిరా చూపుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్





నల్లగొండలో ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, టీడీపీ నాయకుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి


నకిరేకల్‌లో ఓటు వేసిన నేతి విద్యాసాగర్


నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంలలో ఓటు వేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కుటుంబసభ్యులు

ప్రశాంతంగా పోలింగ్


మునుగోడులో ఓటు వేసేందుకు క్యూలో నిలబడిన మహిళలు

- బారులు తీరిన ఓటర్లు
- పలు చోట్ల మొరాయించిన ఈవీఎంలు
- ఎన్నికల సరళిని పరిశీలించిన ప్రజాప్రతినిధులు

జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 6 గంటల నుంచే ఓటర్లు ఓటు వేసేందుకు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారులుతీరారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ పూర్తయింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉన్నంత హడావుడి మాత్రం ఓటర్లలో కనబడలేదు. పోలింగ్ ముగిశాక అధికారులు ఈవీఎంలను పెట్టెల్లో భద్రపరిచి పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో సీల్ వేశారు. పోలింగ్ కేంద్రాల్లో పోలీసులతో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పలు పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలను మొహరించారు. ఆయా పార్టీల నాయకులు పోలింగ్‌స్టేషన్ సమీపంలో హడావుడి చేశారు. నూతన ఓటర్లు తమ ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు.

నల్లగొండ: నల్లగొండ జిల్లా కేంద్రంలోని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగార్జునకాలనీలోని ఎంవీఆర్ హైస్కూల్‌లో గుత్తా సుఖేందర్‌రెడ్డి, అరుంధతి దంపతులు, తనయుడు అమిత్‌రెడ్డి, అఖిలారెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సబిత దంపతులు నల్లగొండ పబ్లిక్ స్కూల్‌లోని 114వ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన కుమార్తె శ్రీనిధిరెడ్డి, ప్రవీణ్ దంపతులు ఓటు వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ప్రజల చేతిలో ఆయుధమని అన్నారు. ఆయనవెంట మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, చైతన్య దంపతులు ఉన్నారు. ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి దంపతులు బోయవాడ పోలింగ్‌స్టేషన్‌లో తమ ఓటు వేశారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి 115వ బూత్‌లో ఓటును వినియోగించుకున్నారు. ఆయన వెంట మునిసిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి ఉన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, టీడీపీ నల్లగొండ నియోజకవర్గ పార్లమెంటు అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

● **శాలిగౌరారం:** మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 73.20 శాతం పోలింగ్ నమోదైంది. అసెంబ్లీ కంటే ఈ ఎన్నికల్లో ప్ర జలు తక్కువగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాలిగౌరారం సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు.

● **మిర్యాలగూడరూరల్:** మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. యాద్గార్‌పల్లిలోని మరో పోలింగ్ కేంద్రంలో వృద్ధులకు వీల్‌చైర్ అందుబాటులోకి తీసుకురాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండలంలోని సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, యాద్గార్‌పల్లి గ్రామంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

దేవరకొండ: దేవరకొండ నియోజకవర్గంలో 328 పోలింగ్‌స్టేషన్లలో చెదురుముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. హైదరాబాద్, వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వలస ఓటర్లను వివిధ పార్టీలకు చెం దిన నాయకులు రప్పించారు. డిండి మండలం దేవత్‌పల్లితండాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు డీఎస్పీ గిరిబాబు తెలిపారు. పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన ఈవీఎంలను ఆర్టీసీ బస్సుల్లో నల్లగొండకు తరలించనున్నట్లు ఆర్డీవో శ్రీరాములు తెలిపారు.

మండలంలోని కమలాపూర్‌లో ఎమ్మెల్యే బాలునాయక్, జ్యోతి దంపతులు, రత్యతండా పరిధిలోని పోలింగ్‌బూత్‌లో మాజీ ఎమ్మెల్యే రమావత్ ర వీంద్ర కుమార్ కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేశారు. సీపీఐ జాతీయ కా ర్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా న ర్సింహారెడ్డి వారి స్వగ్రామమైన పడ్మట్‌పల్లిలో ఓటు వేశారు.

పెద్దఅడిశర్లపల్లి: మండలంలో 72.93 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మండలకేంద్రంలో కాంగ్రెస్ జడ్పీ ఫ్లోర్‌లీడర్ అలుగుబెల్లి శోభారాణి ఏవిరెడ్డి ఓటు వేశారు. ఈ సారి ఎక్కువగా యువత, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంగడిపేట గ్రామ పంచాయతీలో ఓటర్ చిట్టీలను అందజేయకపోవడంతో కొంత ఇబ్బందులకు గురయ్యారు. పోలింగ్ సరళిని ఏఎస్పీ ఎస్పీ రాములునాయక్ పరిశీలించారు.

తిప్పర్తి: మండలంలో మొత్తం 37 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చందంపేట: మండలంలో 70శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల పర్యవేక్షణ అధికారులు శ్రీలక్ష్మీ, సత్యనారాయణ తెలిపారు.

మునుగోడు రూరల్: మునుగోడు మండలం కోతులారం గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, అనిత దపంతులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

చిట్యాలరూరల్: చిట్యాల మండలంలో మాక్ పోలింగ్‌లో సమయంలో ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు వెంటనే సరిచేశారు. మండలంలోని ఉరుమడ్లలో నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, గుత్తా మోహన్‌రెడ్డి కుటుంబసభ్యులు ఓటు వేశారు.

చిట్యాల: మండలంలో 79.23శాతం పోలింగ్ నమోదైంది. చిట్యాలలో ఓటింగ్ సరళిని ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు.

మిర్యాలగూడ టౌన్: పట్టణంలో ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టణంలో మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నాగలక్ష్మి దంపతులు, యూత్ కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి మిట్టపల్లి వెంకటేష్, మాజీ ఎమ్మెల్సీ ధీరావత్ భారతీరాగ్యానాయక్, ఆమె తనయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత స్కైలాబ్‌నాయక్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లో 47 శాతం పోలింగ్ నమోదైంది. సాగర్ సీఐ బీసన్న, ఎస్ఐ సంపత్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు ఏ ర్పాటు చేశారు.

డిండి: మండలంలో 71శాతం పోలింగ్ నమోదైంది. జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లను స్వగ్రామాలకు తీసుకురావడంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఆసక్తి చూపలేదు. దేవత్‌పల్లితండాలో స్వల్పఉద్రిక్తత మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

దామరచర్ల: మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

గట్టుప్పల్: మండలంలోని 17 పోలింగ్ కేంద్రాల్లో 70 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

మర్రిగూడ: మండలంలో 81.43 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మండలంలో పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కట్టంగూరు: మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో 78.17 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ తెలిపారు.

చండూరు రూరల్: భువనగిరి పార్లమెంట్ పరిధిలోని చండూరు మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 81.97శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు వెల్లడించారు.

నిడమనూరు: మండలంలోని బంకాపురంలోని పోలింగ్ బూత్ 87లో ఈవీఎం మొరాయించడంతో అరగంట ఆలస్యంగా పోలింగ్ మొదలైంది. ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భగత్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ తీరు పరిశీలించారు.

నార్కట్‌పల్లి: మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కొత్త ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు పత్రం గుర్తింపు కారులతో పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఉత్సాహంగా ఓటు వేశారు. మండలంలోని బ్రాహ్మణవెల్లంలలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నక్కలపల్లిలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కనగల్: మండలంలో మొత్తం 36,165 ఓటర్లకు 50 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏఎస్పీ రాములునాయక్ జీఎడవల్లి పోలింగ్ కేంద్రాన్ని, డీఎస్పీ శివరాంరెడ్డి కనగల్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎంపీపీ కరీంపాష ఇస్లాంనగర్‌లో, జడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్ కనగల్‌లో ఓటు వేశారు.

హాలియా: నాగార్జునసాగర్ నియోజకవర్గంలో స్వల్ప సంఘటనలు మినహా లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 74.4శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. నాగార్జునసాగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, సుమతి దంపతులు, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ఓటు వేయగా ఇబ్రహీంపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, తన తల్లి నోముల లక్ష్మి కలిసి ఓటు వేశారు.

మాడ్గులపల్లి: మండలకేంద్రంలోని ఒక పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభమైంది. మండల వ్యాప్తంగా 80శాతం పోలింగ్ నమోదైంది.

తిరుమలగిరి(సాగర్): మండలంలోని 34 గ్రామపంచాయతీలకు అధికారులు 44 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మిర్యాలగూడ: మిర్యాలగూడ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో 73.29 శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలిపారు. ఎన్నికల అబ్జర్వర్ మనోజ్‌కుమార్‌మాణిక్‌రావు సూర్యవంశీ పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించారు. పట్టణంలోని హౌజింగ్‌బోర్డులో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రెడ్డికాలనీలో డవ్‌హిల్ స్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మీనా కళాశాలలో మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మట్టపల్లి వైష్ణవి అమెరికా నుంచి వచ్చి దామరచర్ల మండలం పర్సునాయక్ తండాలో ఓటు వేశారు.

పెద్దవూర: మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పిన్నవూరలో మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి, పులిచర్ల గ్రామంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి కుటుంబసభ్యులతో ఓటు వేశారు.

కేతేపల్లి: మండలంలో 74.81 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పోలింగ్ సరళిని సమీక్షించారు. మండలంలోని పోలింగ్ సరళిని నియోజకవర్గ నోడల్ అధికారి, కేతేపల్లి తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, శాలిగౌరారం సీఐ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

మునుగోడు: మండలంలో 84.71శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. సాయంత్రం 6గంటల సమయం దాటిన తర్వాత వచ్చిన ఓటర్లను గేటు లోపలికి అనుమతించలేదు. ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్‌తో జడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణి రవిముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్‌నేతలతో పాటు పలువురు ప్రముఖులు మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక శివరామక్షేత్రంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

నకిరేకల్: నకిరేకల్ నియోజకవర్గంలో 77.8 శాతం పోలింగ్ నమోదైంది. నకిరేకల్‌లోని జడ్పీ హైస్కూల్‌లో శాసనమండలి డిప్యూటీ మాజీ వైస్‌చైర్మన్ నేతి విద్యాసాగర్, నకిరేకల్‌లోని వాసవీ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్ప దంపతులు తమ ఓటును వినియోగించుకున్నారు. ఓటింగ్ సరళిని జిల్లా అదనపు కలెక్టర్, ఏఆర్ఓ పూర్ణచంద్ర పర్యవేక్షించారు.

క్యూలైన్‌లో నిలబడి ఓటు వేసిన కలెక్టర్ హరిచందన



ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ హరిచందన

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన సోమవారం క్యూలైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలోని చెన్నకేశవ మెమోరియల్ స్కూల్‌లోని 69వ పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ ఓటు వేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పర్యవేక్షణ చేశారు.


హాలియా: స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించేందుకు ఈవీఎంలను తీసుకొస్తున్న సిబ్బంది


నల్లగొండలో ఓటు వేసేందుకు వచ్చిన ట్రాన్స్‌జెండర్లు

ఎన్నికల సరళిని పరిశీలించిన నాయకులు


తుంగతుర్తిలో నాయకులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి, మే 13: మండలంలో ఎన్నికల సరళిని ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం మధ్యాహ్నం పార్టీ నాయకులతో సమీక్షించారు. మండలంలోని బండపాలెం, కొండకిందిగూడెం, ఉప్పలపహాడ్, తుంగతుర్తి, చెరుకుపల్లి, కేతేపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాసయాదవ్, నాయకులు జి.మాధవరెడ్డి, ఎం.వెంకట్రాంరెడ్డి, బీరం జాన్‌రెడ్డి, మట్టి సాల్మన్, మారం భిక్షంరెడ్డి, ముత్తయ్య ఉన్నారు.

దేవరకొండ: దేవరకొండ, కొండభీమనపల్లి, తెలుగుపల్లి, డిండి మండలాల్లో పోలింగ్ సరళిని నల్లగొండ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు.

మర్రిగూడ: భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు బీజేపీదేనని ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. మోదీ పలు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట నాయకులు పందుల రాములుగౌడ్, పిట్టల శ్రీనివాస్, గ్యార గోపాల్, గ్యార గిరి, పార్టీ మండల అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, మహేష్, రవి, పరమేష్, పరశురాం ఉన్నారు.

హాలియా: పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సరళిని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ హాలియా, నిడమనూరు, త్రిపురారం మండలాలకు వెళ్లి పోలింగ్ శాతాన్ని తమ అనుచరులను అడిగి తెలుసుకున్నారు.

CLASSIFIEDS

WANTED

★ Wanted Experienced, Qualified & Fluent in English Principals, Teachers for all subjects for Nampally & Chandur. Salary Negotiable. Walk in interview with Resume on 15/05/24 from 9.00 a.m. to 4.00 p.m at Gandhiji English Medium School Chandur, Nalgonda Dist. Mobile: 9440481414, 9966371121

AJY_152613

కావలెను

★ నల్లగొండ పట్టణంలో స్కూల్స్, కాలేజీలు, హాస్పిటల్స్, సినిమాహాల్స్‌లో పనిచేయుటకు వర్కర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. నల్లగొండ లోకల్ వారు మాత్రమే. సంప్ర. 7794029607

AJY_134948

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని, ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)
210/- Only
Extra Line 45/- Only
For Ads Contact :
NALGONDA DIST 9985413656 9985413365
SURYAPET DIST 9703618713, 9985401015
YADADRI BHONGIRI DIST 9177572576

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం : రాజగోపాల్‌రెడ్డి


మర్రిగూడలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ, మే 13: భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మర్రిగూడ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో కాంగ్రెస్ కార్యకర్తలను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లు గెలవడం ఖాయమన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, నవీన్ కుమార్, శ్రీనివాస్ నాయక్, పాల్వాయి అనిల్‌రెడ్డి, వెంకటంపేట బాలయ్య, పాండు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

కనిలాల్ మృతి బాధాకరం : పల్లా వెంకట్‌రెడ్డి


రవీంద్రకుమార్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న వెంకట్‌రెడ్డి

దేవరకొండ, మే 13: దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ తండ్రి, రత్యతండా మాజీ సర్పంచ్ రమావత్ కనిలాల్ మృతి బాధాకరమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని రత్యతండాలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, కుటుంబసభ్యులను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, దేవేందర్‌రెడ్డితో కలిసి పరామర్శించి ఓదార్చి మాట్లాడారు. కనిలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పల్లా దేవేందర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్‌గా సురేందర్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ

నల్లగొండ, మే 13: నల్లగొండ రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) ఇన్‌స్పెక్టర్‌గా సోమవారం ఎం.సురేందర్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పీటీ. ఇంగలే మహారాష్ట్రలోని జల్నా జిల్లాకు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సురేందర్‌గౌడ్ మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

శాలిగౌరారం, మే 13: శాలిగౌరారం మండలం తక్కళ్లపహాడ్ గ్రామానికి చెందిన మాగి శ్రీశైలం ప్రమాదంలో రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉన్న శ్రీశైలం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, నాయకులు కట్టంగూరి సురేందర్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో తీరుపారి మల్లయ్య, చెరుకు జానయ్య, పులిగిల్ల నరేందర్, బీమనపెల్లి చంద్ర, మాగి సైదులు, చెరుకు శంకర్, గంట సైదులు, కుర్ర లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

పెద్దఅడిశర్లపల్లి, మే13: విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. ఈ సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రైతు పేర్ల నాగేష్ చెందిన గేదె సోమవారం మేత కోసం గ్రామ శివారులోని వ్యవసాయ పొలానికి వెళ్లింది. మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వచ్చే కేబుల్ వైర్‌కు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతి చెందింది. రూ.70 వేల విలువైన గేదె మృతి చెందిందని తనకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని బాధిత రైతు కోరారు.